"మనసుమీది మరక" బయటికి కనిపించేదికాదు. ఒక్కోరి విషయంలో, ఒక్కోసందర్భంలో దానికి పరమాణువుకున్నంత శక్తివుంటుంది. అది పేలితే యెన్ని జీవితాలు శిథిలాలవుతాయో యెవరూ చెప్పలేరు. బ్రద్దలయ్యే ధర్మమేతప్ప ఫలితాన్ని తెలుసుకునేగుణం పరమాణువుకు లేదు కూడా..!




రెల్లుగడ్డి పొరలాంటి క్రాఫు, చిన్నచిన్న గోళీల్లాంటి కళ్ళు, పొట్టిముక్కు, పెద్దనోరు, బుల్లిబుల్లి చెవులు. బుజ్జిబొజ్జ, ఎలక తోలురంగు. ఇదీ మా నాన్నారి బాహ్యరూపం


ఆకారంలాగే ఆయన అంతరంగం వికారంగా వుంటుంది. తన తొండాన్ని పదిలంగా కైలాసంలోదాచి, భూలోకానికి షికారువచ్చిన గణపతిలా వుంటారాయన. ఆడది పిల్లల్ని కంటుందనేది ఫాక్టు. మా నాన్నారు ఎనుబోతులా భయంకరంగా. వొథెల్లోలా వికృతంగా వుంటారనేదికూడా ఫాక్టే. ఇటువంటి ఫాక్ట్సను కొమ్ములు తిరిగిన సైంటిస్టులు కూడా మార్చలేరు కదండీ. అందుకని ఆయన రూపాన్ని వున్నదున్నట్లు చెప్పాను. మురికిలో దొర్లే పందిని చూస్తే అందరికీ అసహ్యంతో పాటు భయం కూడా కలుగుతుంది. అదలా మురికిలో యే వికారమూ లేకుండా స్వేచ్ఛగా విహరిస్తున్నందుకు అసహ్యం. దాన్ని కదిలిస్తే ఆ ఛండాలాన్ని మనమీగకు చిమ్ముతుందనే భయం. నాకు మా నాన్నారి పట్ల సరిగ్గా యిదే అభిప్రాయం వుంది. నాకు పితృభక్తి లేదని, నేను పితృద్రోహి ననుకుంటే అది కేవలం మీ పొరబాటు. నా హృదయంలో లీటర్లకొద్దీ పితృభక్తి స్టోరయి వుంది మా నాన్న విడిచిన విడుస్తున్న వాగ్బాణాలకు నా హార్టు తూట్లుపడి లీటర్లకొద్దీ వున్న పితృభక్తి కారి పోయింది

గోడవున్లలో దాక్కొని వెలుగును చూడటానికి భయపడే నిత్యావసర వస్తు

## [illegible] ఉత్తరాలు

### అమ్మాయి నచ్చితేనే గదా....

బి. ఎ. వరకు చదివాను. ఇప్పుడు నా వయస్సు 27 సంవత్సరాలు. 5, 6 సంవత్స



రములుగా ప్రయివేటు కాంట్రాక్టర్లో ఉద్యోగం చేస్తున్నాను. గవర్నమెంటు ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తున్నాను- అనుకూలవతి అయిన భార్యగా మా కులంలో అమ్మాయినే వివాహమాడదలచాను. ప్రేమించి పెళ్ళి చేసుకోవటం నా ఉద్దేశం కాదు. పెండ్లి చూపులలో అమ్మాయి నచ్చితేనేగదా ఆమెను వివాహమాడ్తాం. అంటే ఆ అమ్మాయిని ప్రేమించినట్టేగదా! కట్నాల గురించి నాకే విధమైన ఆసక్తిలేదు. నాకు రాబోయే భార్య అదృష్టం బాగుండి గొప్పవాళ్ళింట కాగల్గితే చాలు. అంతకన్నా వేరే కట్నాలు అక్కర్లేదు. పరిస్థితులు బాగా లేకపోతే ఆవిడ దురదృష్టం అని కించపరచకూడదు. భార్యను పోషించుకునే మనో ధైర్యం ముందు కావాలి. ఆమె తెచ్చే ఆ కట్నం డబ్బులు పెండ్లిరోజే అయిపోగలవు. పైగా అమ్మాయి తరఫువాళ్ళు అప్పులపాలు కావటం. స్త్రీని గౌరవించాలి. అలాగే స్త్రీలు కూడా మగవారిని గౌరవించాలి. అమాయకులుగా వుండే మగవాళ్ళను చూసి స్త్రీలు హేళన చేయకూడదు. అమాయకులుగా వుండే స్త్రీలను మగవాళ్ళు మోసం చేయకూడదు—

యస్. వి. యస్. కోటేశ్వరరావు.

c/o యస్. వి. కృష్ణయ్య.
21–62 పోస్టు ఆఫీస్ స్ట్రీట్.
బాలాజీ నగర్, నెల్లూరు

### ఇవ్వడం కాదు తీసుకోవడం కూడా....

వయసు 23 సంవత్సరాలు. బి.కాం. తో పాటు ఒకడిప్లమా కూడా వుంది. అయినా



రెండు సంవత్సరాల నుంచి నిరుద్యోగము. ఉద్యోగానికి కావలసింది అర్హతలు కాదు- పై అధికారుల అండదండలు ముఖ్యం. రాజకీయాలకు మనం వుపయోగపడకుండా రాజకీయాలను మనం వుపయోగించుకోవాలి.

ఎక్కడో వున్న దేవుణ్ణి జ్ఞాపకం చేయడం కంటె తోటి మనిషి గురించి ఆలోచించడం మానవతాలక్షణం కట్నాలు తీసుకోవడం కాకుండా ఇవ్వడం కూడా తప్పని తెలుసుకుంటే మార్పు వస్తుంది నన్ను అభిమానించే వ్యక్తుల్నే నేనూ గౌరవిస్తాను.

అక్కినపల్లి నర్సింహాచారి

H. No : 5-3-830, గోషామహల్,
హైదరాబాదు – 500 012.

పట్లా నాన్నారి పట్ల ద్వేషం, అసహ్యం నా గుండెల్లో గూడు కట్టుకున్నాయి. వాటి లెవెల్‌ను కంట్రోలు చేస్తున్న నాలోని సహనం నాకు తెలియకుండానే నశించిపోతుంది. అప్పుడు డేంజర్ లెవెల్‌ను మించిపోయిన ద్వేషం, కసి, అసహ్యం గుండెల గోడలను పగులగొట్టుకుని వెల్లువలై ప్రవహిస్తాయి. నాన్నను సుడిగుండంలోకి త్రోసివేస్తాయి. తప్పదు. తప్పదు మా నాన్నారి శరీరం అయితే కండ, క్రొవ్వుపట్టి పిప్పళ్ళ బస్తాలా తయారయ్యిందిగాని, మనిషికి అతి ముఖ్యంగా కావలసిన మనసూ, మైండూ [illegible] ప్రమాదాంలోకి సంకోచించి [illegible] అనుమానం అది ఆయనగారి అణువణువున వ్యాపించి ఆయనను బ్రతికుండగానే [illegible] తింటోంది. ఆయన తలలో ఎప్పుడు చెయ్యిపెట్టినా బుర్రెడు అశాంతి దొరుకుతుంది. నిత్య శంకితుడు ఏం సుఖపడతాడు చెప్పండి. మందార మొగ్గలా యెర్రగా, సన్నజాజి తీగలా నాజూగ్గా వుండే అమ్మను, ఈ అడవి మృగానికి ఏ మతిమాలిన దేవుడు ముడిపెట్టాడో నాకర్థం కాదు. అమ్మనూ, నాన్ననూ ప్రక్క ప్రక్కన చూస్తుంటే చిలకమ్మను ఎలుగుబంటికి పెళ్ళిచేసినట్లూ, మురికి పందికి ముత్యంలాంటి పాపరాయిని కట్టబెట్టినట్లనిపించి విలవిల్లాడేదాన్ని. ఎందుకంటే వాళ్ళను చూస్తుంటే భార్యాభర్తలు కాపురం చేస్తున్నట్లు వుండేదికాదు నాకు. పశువును పెళ్ళి చేసుకుని దానితో కాపురం చెయ్యమని ఏ మునిచేతో శపించబడిన దేవకన్యలా వుండేది అమ్మ!

వాళ్ళిద్దరికీ రూపురేఖల్లోనేగాక, స్వభావాలలో మానసికానికీ, మట్టి బెడ్డకూ వున్న భేదం వుండేది. అమ్మ మనసారా నవ్వడంగాని, చక్కగా అలంకరించుకోవడం గాని నేనెప్పుడూ చూడలేదు. లక్ష్మీదేవిలా వుండే అమ్మ పెద్దమ్మోరి వేషంలో దర్శనమిస్తుండేది. పెళ్ళయిన తర్వాత అమ్మ సంతోషాన్ని పారేసుకుని దిగులునూ, దుఃఖాన్ని వెంటేసుకు తిరుగుతోందని అమ్మమ్మ వాపోయేది. తను పారేసుకున్న సుఖసంతోషాలు నాన్నారు చచ్చిన మరుక్షణంగాని తనకు దొరకవని అమ్మకు తెలుసు. కానీ ఆమె ఆ మాట పైకి చెప్పుకోలేదు. కారణం ఆమె మూర్తీభవించిన పాతివ్రత్యం. టిపికల్ భారతనారి.

ఆమెకు భర్తే దైవం. సంఘం పెళ్ళి పేరుతో బిగించిన సంకెళ్ళలో వుక్కిరిబిక్కిరై నలిగిపోతూకూడా హాయిగా బ్రతుకుతున్నట్లు నటించాలి. తనంత అదృష్టవంతురాలు లేదన్నట్లు పోజు పెట్టాలి. తప్పదు.

కుష్టువాడితో నయినా మనస్ఫూర్తిగా కాపురంచెయ్యమని శాసించే మన సంఘం. ఏ లోపంలేని నాన్నారితో కాపురం చెయ్యలేనంటే పూరుకుంటుందా? నెత్తిన వుంగరాల బ్రేళ్ళతో మొట్టికాయలు వేసి, తాటాకులు కట్టి నిప్పంటిస్తుంది. అందుకే నేను అమాయకంగా "అమ్మా! నాన్నారినెలా పెళ్ళిచేసుకున్నావు? చూస్తుంటేనే డోకొస్తోంది", అంటే, "తప్పు, అలాంటి మాటలనకూడదు," అనేది. అమ్మకు మామయ్యలూ, బావలూ, వరసయ్యే మగాళ్ళు నాన్నారింట్లో వున్నప్పుడే రావాలి. ఆయన సమక్షంలోనే అమ్మతో మాట్లాడాలి. పరాయి మగాళ్ళు వచ్చినప్పుడు తమ్ముడో, అన్నయ్యో వెళ్ళి మాట్లాడాలి గాని, అమ్మగాని, పసివాళ్ళమయిన నేనూ, అక్కయ్యగాని బయటకు వచ్చి వాళ్ళ కంటపడకూడదు. ఈ ఆంక్షల వెనుక నాన్నారి మనస్సులోవున్న అనుమానాన్ని ఏ ఆడదిమాత్రం ఎలా సహించగలదు. కానీ ఈ అవమానాలను, అనుమానాలనూ సహిస్తోంది, ఎందుకు? కేవలం మా కోసం. కడుపున పుట్టిన బిడ్డల భవిష్యత్తు కోసం, మనస్సును చంపుకుని. ఆత్మాభిమానాన్ని అణగద్రొక్కి నాన్నారి భార్యగా జీవచ్ఛవంలా బ్రతుకుతోంది అమ్మ. నిజం చెప్పాలంటే మా నాన్నారు నారీ ద్వేషి. ఆయన దృష్టిలో ఆడదాని శీలానికి విలువ లేదు.

ఆడదంటే అనుక్షణం మగాడి పక్కలోకి చేరాలని వువ్విళ్ళూరే కాముకి అని ఆయన అభిప్రాయం. ఉద్యోగాలు చేసే ఆడాళ్ళు, పెద్ద చదువులు చదివే పెళ్ళికాని ఆడాళ్లూ ఆయన దృష్టిలో పతితలు. "వాళ్లూ ఉప్పూ కారం తినే మనుషులేగా. ఇంత

కాలం పెళ్ళి పెటాకులూ లేకుండా ఎలా వుండగలరు. చాటుగా ఎవర్నో కుదుర్చుకునే వుంటారు" అని నాన్నారు వెకిలిగా అంటుంటే ఫెడీల్మని చెంప వగలగొట్టాలనీ, తుపుక్కున ముఖాన వుయ్యాలనీ అనిపించేది. ఇహ ఆయన లేడీడాక్టర్స్‌మీదా, నర్సులమీదా చేసే కామెంట్స్ వినలేక తల పగలగొట్టుకుని చావాలనిపించేది. "ఫామిలీ ప్లానింగొచ్చి అవినీతిని పెంచిందయ్యా. ఈ డాక్టరమ్మలూ, నర్సమ్మలూ మరీ బరితెగించారు. కడుపు రాకుండా ఏ మాత్రలు మింగాలో, కడుపు ఎట్లా తీసుకోవాలో వీళ్ళకు బాగా తెలుసు. తెలీని ఆడోళ్ళకి చిక్కుగాని వీళ్ళకేముంది. జామ్మని వెలిగిపోతున్నారు." అనే వారు. అసలాయన యే ఆడదాన్ని గురించీ మంచిగా మాట్లాడగా నేను వినలేదు. స్త్రీని యింతగా అసహ్యించుకునే నాన్నారు మహారసికులట. అమ్మను పీల్చి పిప్పి చేసేది చాలక, బయటి కుళ్ళుపూలనుకూడా వాసన చూసేవారట. నిప్పులాంటి మనిషని పేరు తెచ్చుకున్న ఆడాళ్ళను కూడా యిష్టే తీసిపారేసేవారు. "అది నిప్పయితే దాన్ని ఆర్పడానికి నీళ్ళున్నయ్యయ్యా. ఆ కోతి ముఖం దగ్గరకు యే మగాడు వెళతాడయ్యా? అవకాశం చిక్కక పతివ్రత వేషాలు వేస్తుంది" అనే వారు.

మా ప్రక్కింటి రావుగారమ్మాయి సుశీల యేదో ఆఫీసులో వుద్యోగం చేస్తోంది ఆ అమ్మాయి చాలా మంచిదని అందరికీ తెలుసు. కష్టాల్లోవున్న కుటుంబాన్ని ఆదుకోవాలని విధిలేక వుద్యోగం చేస్తోంది. తనకు మరో వూరికి బదిలీ అయిందని అమ్మకుచెప్పి వెళ్ళింది. ఆమె నటు వెళ్ళనిచ్చి హాల్లో ఫ్రెండ్స్‌తో కూర్చున్న నాన్నారు "వున్న వూళ్లో అయితే గోలవుతుంది. పరాయి వూరయితే ఏ మొగుడితో తిరిగినా పట్టించుకునే నాధుడుండడు" అని అదేదో గొప్ప విట్టయినట్లు పకపకా నవ్వుతుంటే మిత్ర బృందం ఆయనతో శృతి కలిపారు. ఆ క్షణంలో నాకు నాన్నారి మీదపడి రక్కాలనీ, గొంతు పిసకాలనీ, పగలబడి నవ్వుతున్న ఆ మొగరాయుళ్ళ బుర్రలు బద్దలు కొట్టాలని అనిపించింది. ఆవేశంగా లేచాను. అమ్మ నా చెయ్యి పట్టుకుని గుంజింది. అమ్మ ఎప్పటికప్పుడు నన్ను వెనక్కు లాగుతూనే వుంది. నాన్నారన్న మాటలు రావుగారికెలాగో తెలిశాయి. ఆయన నలుగుర్ని వెంటేసుకుని యింటిమీద కొచ్చారు. మా నాన్న సంగతి మా వాడకట్టు వాళ్ళందరకూ తెలుసు. ఆయనంటే ప్రతి ఒక్క


## ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS)

F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో





# మల్లెపందిరి

## వేసవి

వస్తువును వస్తువుతో పోల్చడం మామూలు. సామాన్య విశేషాన్ని గుణంతోనో అభౌతికమయిన దానితోనో పోలిస్తే? సాధ్యం కావాలిగాని అదీ అద్భుతంగా ఉండడానికి వీలుంది.

'శార్ఙ్గధరపద్ధతి'లోనే, భాసుడి శ్లోకమే.

తీక్ష్ణం రవి స్తపతి నీచ ఇవాచిరాఢ్యః
శృంగం రురు స్త్యజతిమిత్ర మివాకృతజ్ఞః।
తోయం ప్రసీదతి మునేరివ చిత్తమంతః
కామీ దరిద్ర ఇవ శోష ముపైతి పంకః॥

వేసవిని వర్ణిస్తున్నాడు.

నడమంత్రపు సిరిగల నీచునివలె సూర్యుడు తీక్ష్ణంగా తాపం కలిగిస్తున్నాడు. (రురు మృగం కొండ కొమ్మన వుండడానికి మామూలుగా చాలా యిష్టపడుతుంది.) కాని ఆ యెండవేళ అకృతజ్ఞుడు మిత్రుణ్ణి విడిచినట్టు గిరిశృంగాన్ని విడిచి పెట్టేసింది. ముని అంతరంగంలాగా నీరు నిస్తరంగంగా వుంది. దరిద్రుడయిన కాముకుడివలె యెండిపోతోంది బురద.

వేసవిలో బురద యేమిటండీ, అంటే చెరువు గట్టున నది వొడ్డున నీరు యింకిపోగా వున్న బురద వుండదూ? ఒకవేళ మీరు కావాలనుకుంటే వర్షం తరవాత ఒక యెండ రోజు అనుకోండి. ఆ యెండ మనుష్యుల ప్రవర్తనను జ్ఞాపకం చేస్తోంది.

—సౌభరి

రికి కోపం, అసహ్యం. అవకాశం చిక్కడంతో నలుగురూ కలిసి ఇంటి మీద పడ్డారు. అంతవరకూ ట్యూబ్ లైట్‌లా వెలిగిపోతున్న నాన్నారి ముఖం బుడ్డి దీపంలా మసిబారింది. ఎన్నడూ వీధి ముఖం చూడని అమ్మ పరిస్థితి గమనించింది. గబగబా బయటకు వచ్చి రావుగారి చేతులు పట్టుకుని బ్రతిమాలింది. "అన్నయ్యగారూ! ఈ వొక్క తప్పూ క్షమించండి. ఇవి చేతులుకావు కాళ్ళనుకోండి. ఇకమీద అలా జరిగితే నాదీపూచీ" అంది దీనంగా.


నాన్నారిని తన్నాలనే ప్లానుతో కర్రలుచ్చుకుని వీరభద్రుళ్ళలా వచ్చిన మనుషులు అమ్మ మాటలతో మెత్తబడ్డారు. "చెల్లెమ్మా! నీ ముఖం చూసే నీ మొగుణ్ణి తన్నకుండా వదిలిపెడుతున్నాం ఈసారి ఏ ఆడపిల్ల గురించయినా నోరు జారాడా ఖైమా చేసేస్తాను. జాగ్రత్త." అంటూ గట్టి వార్నింగిచ్చి రావుగారు సపరివారంగా వెళ్ళిపోయారు. నిజం చెప్పొద్దూ, నాన్నారికి దేహశుద్ది జరుగుతుంటే చూడాలని చాలా కుతూహలంగా వుంది నాకు. అడ్డొచ్చిన అమ్మమీద చాలా కోపం వచ్చింది. నాలుగుతగిలితే తిక్క కుదిరేదికదా! అమ్మకేం తెలీదసలు. అప్పటివరకూ అమ్మ వెనకాల నక్కలా నక్కిన మనిషి, వాళ్ళటు వెళ్ళగానే ప్రళయకాల రుద్రుడిలా విజృంభించాడు. "ఏమే రంకుముండా! పరాయి మగవాళ్ళముందుకు వచ్చిందిగాక, వాడి చేతులు పట్టుకుంటావుటే. చూడు నిన్నేం చేస్తానో." అంటూ అట్లకాడ ఎర్రగా కాల్చుకు వచ్చి గులాబీ పూల లాంటి అమ్మ రెండు చేతుల మీదా వాతలు వేశాడు. కెవ్వున అరిచి అమ్మ క్రింద పడిపోయింది. నేనూ, అక్కయ్యా నోట మాట రాక ప్రతిమల్లా చూస్తూ నిల్చుండిపోయాము. అంతవరకూ నాలో ఆయన పట్ల వున్న ద్వేషానికీ, అసహ్యానికీ, ఎంతచెడ్డా కన్నతండ్రి అనే చిన్న అడ్డుకట్ట వేశాను. ఈ సంఘటనతో ఆ చిన్న గట్టు కూడా తెగిపోయింది. అమ్మ చేతి వాతలు పదిరోజులకుగాని మానలేదు. అప్పుడు ఆమె పడిన బాధ ఆ భగవంతుడికే తెలుసు. అలాంటి పరిస్థితుల్లో కూడా నాన్నారికి శ్రద్ధగా వేళకన్నీ అమరుస్తున్న అమ్మను చూస్తే నాకు జాలితోపాటు ఆశ్చర్యం కలిగింది. ఈవిడ మనిషా? దేవతా? నాన్నలాంటి రాక్షసుణ్ణి ఎలా క్షమించగల్గుతోంది? అదే నేనయితే నీకూ, నీ కాపురానికో నమస్కారమని వెంటనే బయటకు వెళ్ళిపోయేదాన్ని. పుట్టిల్లనేది లేకపోతే నాలుగిళ్ళలో అడుక్కునో, పాచిపని చేసో బ్రతికేదాన్ని కాని, ఈ నరకం మాత్రం భరించేదాన్నికాదు. నాన్నారి కోసం అమ్మ, తన యిష్టాలనూ, అభిరుచులనూ చంపుకుంది. యేంచేస్తుంది? ఏ జన్మలోనో మహాపాపంచేసి, యీ జన్మలో నాన్నారి లాటి వ్యక్తికి భార్య అయింది. మన సంఘం భార్య చేత ఆసనాన్ని మోపిస్తూ, భర్తను ఆ ఆసనం మీద కూచోబెట్టింది. ఎదిరిస్తే ఎదురు దెబ్బలు తగలడం తప్ప మరే ఫలితం వుండదని అమ్మకు తెలుసు. అందుకే దొరికిన జీవితంతో అమ్మ రాజీపడింది. శారీరకంగా, మానసికంగా ఆ నరకానికి అలవాటుపడింది. వటవృక్షం క్రింద మొలిచిన వేపమొక్కలా అమ్మ వ్యక్తిత్వం నాన్నారి నీడలో మాడిపోయింది. అమ్మకు వీణ వాయించడమన్నా, మంచి బట్టలు కట్టుకోవడమన్నా మహా యిష్టంట. పెళ్ళయిన క్రొత్తలో అమ్మ చక్కగా అలంకరించుకుని వీణ వాయిస్తుంటే బయటనుంచి వచ్చిన నాన్నారు, "ఏమిటీ భోగం వేషాలు? ఇలాంటివన్నీ నా కిష్టం లేదు. అలాంటప్పుడు ఈ సింగారాలన్నీ ఏ మొగుళ్ళకోసం" అన్నారట. అప్పటి నుంచీ అమ్మ వీణ ముట్టుకోలేదట. నాన్నారు వీణను వందరూపాయలకు అమ్మేశారట. అప్పుడప్పుడు అమ్మమ్మ వచ్చి, "నిన్ను గులాబీ పువ్వులా పెంచి చేతులారా ఈ ముళ్ళపొదలో పడేశామేతల్లీ!" అంటూ అమ్మను వాటేసుకుని యేడ్చేది. "షారుకో అమ్మా, వూరుకో. ఆయన వింటారు" అనేది భయంగా అమ్మ. అమ్మ పడుతున్న ఈ కష్టాలన్నింటికీ అమ్మమ్మ చేసిన ఈ పెళ్ళే కారణం గనుక నేను ఆమెతో దెబ్బలాడేదాన్ని. నాకు త్వరగా పెద్దదాన్ని అవ్వాలనీ, బాగా చదువుకుని, మంచి వుద్యోగంచేస్తూ, అమ్మను, నాన్న ముళ్ళ కౌగిలినుంచి తప్పించి దూరంగా తీసుకెళ్ళి సుఖపెట్టాలని వుండేది. అమ్మను నాన్నారు చుట్టాల యిళ్ళకు, పెళ్ళిళ్ళకూ, పేరంటాలకూ పంపేవారుకాదు. తప్పనిసరయి పంపినా, ఫర్లాంగు దూరానికైనా రిక్షామీదో, జట్కాలోనో వెళ్ళమనేవారు. వెళ్ళినా పావుగంటయినా కాకముందే, "పనుందట, నాన్నారు నిన్ను వెంటనే

రమ్మంటున్నారు' అంటూ తమ్ముడిచేతో. అన్నయ్యచేతో కబురు పంపేవారు నాన్నారు నారీద్వేషాన్ని తన చేష్టల ద్వారా మాటల ద్వారా అన్నయ్యలోకి, తమ్ముడిలోకి ఇంజెక్ట్ చేసేవారు. దాంతో వాళ్ళిద్దరు కూడా నాన్నారితో చేరి "ఆడపిల్లలు మీకేం తెలుససలు, షోకులు చేసుకోవడం తప్ప" "ఏయ్! వీధిగుమ్మాల్లో మీకేం పని? రండి లోపలికి." "ఏమిటా వంటిపొర పయిటలు బట నిండుగా వేసుకోలేరు?" "భోగం పాపల్లా తలలో జాజు మాలలు పెట్టారే" అంటూ సాధించేవాళ్ళు.

అలా మా యింట్లో రెండుపార్టీలేర్ప డ్డాయి. ఒకటి నాన్నపార్టీ, మరొకటి అమ్మ పార్టీ. అమ్మ అబల. నాన్నారికి భయపడే మనిషి కావడంతో మా కోర్కెలెప్పుడూ తీరేవికావు. మా ప్రతిపాదనలెప్పుడూ వీగిపోతుండేవి నాన్నారిది అధికారపార్టీ కావడంతో డివైడ్ అండ్ రూల్ పాలసీ ప్రవేశపెట్టారు. అన్నయ్యకూ, తమ్ముడికీ కోరిందల్లా కొనిచ్చేవారు సినిమాలకూ, షికార్లకూ వెంటేసుకు తిప్పేవారు. ఆడపక్షులమని మమ్మల్ని గూట్లో భద్రంగా బంధించి వాళ్ళలా స్వేచ్ఛగా బోర విరుచుకు తిరుగుతుంటే నాకు మహా కచ్చగా వుండేది. "ఒరేయ్ ఎగరండిరా. ఎగరండి. నేను బాగా చదువుకుని. మీకంటే పెద్ద ఉద్యోగం చేస్తారా అప్పుడు మంచి మంచి బట్టలు కొనుక్కుంటాను మీకన్నా ఎక్కువ సినిమాలు చూస్తాను. అమ్మకూ, అక్కకూ అన్నీ కొనిపెడతాను" అంటూ మనసులోనే అనుకునేదాన్ని. నన్నూ, అక్కయ్యనూ స్కూలుకు పంపడం నాన్నారికిష్టం లేకపోయినా, చదువు లేకపోతే పెళ్ళిళ్ళు కావనే భయంవల్ల మమ్మల్ని బడికి పంపేవారు. అన్నయ్య పదవ తరగతి, అక్కయ్య తొమ్మిదవ తరగతిలో వుంటే, నా ఖర్మ కాలి నేనొక సంవత్సరం తప్పడంవల్ల తమ్ముడితోకలిసి ఆరవ తరగతి చదవాల్సి వచ్చింది. నాన్నారి ఆజ్ఞమేరకు వాళ్ళిద్దరు మా యిద్దరిమీదా ఓ కన్నేసి వుంచేవాళ్ళు మిగతా ఆడపిల్లలందరూ, నైలెక్సులూ నైలాన్లూ ధరించి చిలకల్లా స్వేచ్ఛగ తిరుగుతుంటే మేము కిలోలకొద్దీ బరువున్న ముతక బట్టలేసుకుని అన్నయ్యా వాళ్ళు మామీద నాన్నారికేం చాడీలు చెబతారో అనే భయంవల్ల పిల్లుల్లా ముడుచుకు తిరిగేవాళ్ళం. అక్కడికీ అక్కయ్య రాము నాధంగా రబ్బాయితో మాట్లాడిందనో, మరో అబ్బాయినిచూసి నవ్విందనో, మగపిల్లలగుంపు దగ్గర కావాలని పయిట జార్చిందనో, నేను తమ్ముణ్ణిగాక మరో మగ్రాడి నడిగి క్లాసు నోట్సు తీసుకున్నాననో పితూర్లు చెప్పేవాళ్ళు. దాంతో నాన్నారు వెర్రెత్తిపోయి, నాతోపాటు పోణీలు వేసుకుంటున్న అక్కయ్యను కూడా చితకబాదేవారు. చూడలేక అమ్మ అడ్డం వస్తే "వాళ్ళకు భయం చెప్పాల్సిన దానివి వెనకేసుకొస్తావా? ఈ ముండలు రేపేదయినా కాని పని చేస్తే నా పరువేం కాను?" అంటూ రంకెలు వేసేవారు. ఆయనఅనుమానాలు మామధ్యఅగాధాలను సృష్టించాయి ఆ అగాధం పూడుతుందనీ నాన్నని నాన్నలా నేను గౌరవించగలననే నమ్మకం నాకులేదు. మనిషి మనసు అతని మాటలవల్ల తెలుస్తుందట. నాన్నారి మాటలవల్లె ఆయన మనసు మసిబారిందని గ్రహించాను. అద్దంలాటి ఆయన మనసు ఏ ఆడదాని ప్రవర్తన వల్లనో చిట్లి వుంటుంది. నాన్నారి ఆడద్వేషం ఎంతవరకూ వచ్చిందంటే, యింట్లో కనీసం ఆడ కుక్కపిల్లనుకూడా పెంచనిచ్చేవారు కాదు. ఆరోజు ఆయన ఎన్నడూ లేనంత వుత్సాహంగా వున్నారు. ఇంటికి వస్తూనే అందర్నీ సినిమాకు బయలుదేరతీశారు. మా చుట్టూ నాన్నారు సృష్టించిన చీకట్లలో అప్పుడప్పుడూ యిలాంటి బుల్లి, బుల్లి తారకలు మెరవకపోతే జీవితం మరీ దుర్భరమై వుండేది. చకచకా అందరం తయారైపోయాం. తెలుపుమీద చిన్న చిన్న గులాబీ పూలున్న నైలెక్స్ చీర, మాచింగ్ బ్లౌజు, వదులుగా వేసుకున్న జడలో ప్రక్కగా పెట్టిన గులాబీ పువ్వు, పయిట మీదగా వేసుకున్న సన్నని ముత్యాలహారం. చెవులకు వేలాడే జూకాలు. ఆ అలంకరణలో అక్క చాలా అందంగా వుంది. అక్కయ్యను చూసి అందమైన నాగుపామును చూసినట్లు బెదిరిపోయారు నాన్నారు. "ఈ భోగం వాళ్ళ వేషమెక్కడిది నీకు?" గద్దించి అడిగారు నాన్నారు. కోపంతో ఎరుపెక్కిన ఆయన కళ్ళు ఎర్రగోలీల్లా వున్నాయి. తప్పు చేసిన దానిలా అక్క తలొంచుకుని "మొన్న తలపులకు వెళ్ళినపుడు అమ్మమ్మ కొని పెట్టింది" అంది నంగిగా.

"బుద్ధి లేకపోతేసరి. సినిమాకు వెళ్ళేందుకు కూడా యింత సింగారం దేనికి? ఎవరికోసం ఈ షోకులన్నీ?" నాన్నారు గొడ్డులా అరుస్తూనే వున్నారు. అక్క ఏడుస్తూ గదిలోకి పరిగెత్తింది. ఛీ ఛీ వెధవసంత. మిమ్మల్ని బయలుదేరమనడం నాదే తప్పు. పదండిరా మనం వెడదాం" అంటూ అన్నయ్యా వాళ్ళతో వెళ్ళిపోయారు. పదితలల ఆదిశేషువులా నాన్నారు మా కుటుంబాన్ని కాచి రక్షిస్తున్న మాట నిజమే ఎప్పుడు కాటువెయబడతామో, ఎప్పుడా విషజ్వాలలకు ఆహుతి అవుతామో అనే భయంవల్ల క్షణక్షణం ఛస్తూ ఆ పడగ నీడన బ్రతుకుతున్నాం. క్రమంగా మాలో నాన్నారిపట్ల ఘనీభవిస్తున్న ద్వేషం ఆయనపట్ల మాకున్న గౌరవాన్ని, భయాన్ని తుడిచేసింది. ఆయన మాటంటే లక్ష్యం లేకుండా పోయింది. ఎదిరించి మా యిష్టాలను తీర్చుకుంటున్నాం. ఏం చేస్తారేం? కాసేపు పిచ్చివాడిలా వాగుతారు. కాకపోతే నాలుగు దెబ్బలు వేస్తారు. అంతేకదా అనే స్థితికి

బాలి గోపాలం



వచ్చాము. ఈ మొండి ధైర్యంతోటే అక్క నాన్నారితో పోట్లాడి కాలేజీలో చేరింది. నాన్నారిమీద కసితో అక్క కావాలనే మగపిల్లలతో విచ్చలవిడిగా తిరగడం మొదలెట్టింది. అక్కలో క్రొత్తగా వచ్చిన ఈ తెంపు ఏ దుష్పరిణామాలకు దారితీస్తుందో అని భయపడేదాన్ని. "అక్కా నాన్నారి కిదంతా తెలిస్తే?" అంటే, అది ఏమాత్రం తొణుక్కుండా "తెలిస్తే బాగా తెలుసు. పురెట్టుకు ఛస్తాడు. లేకపోతే నన్ను చంపేస్తాడు." అని పకపకా నవ్వేసింది. నాన్నారి మాటలు వినబడగానే మూలకునక్కే అక్కేనా ఈ అక్క. నేను గుడ్లప్పగించి చూస్తూ నిల్చున్నాను. "మరో సంగతి, నాకిపుడు మూడోనెల. మా క్లాస్‌మేట్ గోపాల్ లేడూ, అతనే" అంటూ అక్క అందంగా సిగ్గుపడింది. "ఈ సంగతి తెలిస్తే నాన్న ముఖం ఎలా వుంటుందో చూడాలనివుందే రాధా!" అని విరగబడి నవ్వసాగింది. దొంగ కాని వాణ్ణి పట్టుకుని పదిసార్లు దొంగ, దొంగ అంటే వాడికి తప్పకుండా దొంగతనం చెయ్యాలనే వుడుకుమోత్తనం కలుగుతుంది. నాన్నారి ప్రవర్తన అక్కయ్యలో సరిగ్గా యిదే రియాక్షన్ కలిగించింది. ఈ విషయం నాన్నారికి తెలిస్తే యిల్లెలా మారుతుందో వూహించడానికూడా భయపడ్డాను. అక్కయ్య మాత్రం నిశ్చింతగా తిరుగుతోంది. నేను భయపడిన భయంకర క్షణం రానేవచ్చింది

అగ్నిపర్వతం బ్రద్దలైంది. నిప్పుగోళం పగిలింది. నాన్నారి చేతిలో దెబ్బలు తినీ తినీ అక్క మాంసపుముద్దలా కూలిపోయింది. అప్పటివరకూ బొమ్మలా చూస్తూ నిల్చున్న అమ్మ కెవ్వున అరిచి శివంగిలా నాన్నారిమీదకు దూకింది. ఆ క్షణంలో అమ్మ జడలు విరబోసుకుని చిందులు తొక్కుతున్న కాళికాదేవిలా వుంది. అమ్మ తిరగబడుతోంది. ఆమెలో యిన్నాళ్లుగా నిద్రాణమైవున్న తిరుగుబాటు మనస్తత్వం లక్ష రెక్కలతో విజృంభిస్తోంది. అమ్మ నాన్నారిని నానామాట లంటోంది. ముఖమంతా రక్కుతోంది. షర్టంతా చింపేస్తోంది. ముఖాన వూస్తోంది. భలే భలే. నాకిప్పుడెంతో సంతోషంగా వుంది. నేను చెయ్యాలనుకున్నవన్నీ అమ్మ చేస్తోంది. నేను చేసిన పని నాకు అర్థమయ్యేసరికి నాన్నారు జెయిల్లో వున్నారు. అక్కయ్య మరణం కళ్ళారా చూడ్డంతో నాలో నాన్నారి పట్ల వున్న కసి, ద్వేషం డేంజర్ లెవెల్‌ను దాటేశాయి. నాకు తెలియకుండానే గుండెల గోడలను బ్రద్దలు కొట్టుకుని వెల్లువలై ప్రవహించాయి. నాన్నారిని సుడిగుండంలోకి లాక్కుపోయాయి. కోర్టులో నాన్నారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చాను. ఫలితంగా నాన్నారు ఆజన్మ జయిలు శిక్ష అనుభవిస్తున్నారు. పిచ్చిపట్టిన అమ్మ ఆస్పత్రి పాలయింది. అక్క మట్టిలో కలిసిపోయింది. నాన్నారు జెయిల్లో పడి నెలరోజులు దాటిపోయింది. ఒక్కసారి కూడా ఆయనను చూడటానికి వెళ్ళలేదు. నాన్నారినుంచి నాకో వుత్తరం వచ్చింది. ఏం రాస్తారో అని ఆత్రంగా విప్పి చదివాను. నాన్నారిని రాక్షసుడిగా మార్చిన కారణాలను వెల్లడించే వుత్తరాన్ని యథాతథంగా మీ ముందుంచుతున్నాను. "తల్లీ! రాధా!" అబ్బ ఎంత ఆప్యాయంగా సంబోధించారు. నేను ఎన్నడూ చవిచూడని ఆ ఆప్యాయతకు ఒక్కక్షణం శరీరం

పులకరించింది. "నేను కసాయివాడిలా ప్రవర్తించి మిమ్మల్ని హింసించాను. నేను నాకు ద్వేషిగా మారడానికి కారణం మా అక్కయ్య. మాది గోదావరి వొడ్డున చిన్న కుగ్రామం. మాకు ఆస్తి యేమీ లేదు. పొలాలు కౌలుకు తీసుకుని వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించేవాడు నాన్న. అమ్మకు డబ్బుపిచ్చి. అక్కకు మగాళ్ళపిచ్చి. అమ్మ మద్దతుతో పెళ్ళయి అత్తారింటికి వెళ్ళాల్సిన అక్కయ్య పెడమార్గం పట్టింది. నీతిగా బ్రతికే నాన్న అక్క వ్యవహారం తెలిసి గుండెపగిలి మరణించాడు. అంత చిన్న వయసులో నాన్న చావుకు అక్కే కారణమని గ్రహించగలిగాను. అందమయిన అక్కయ్యను రాక్షసిగా చిత్రించుకుని దాన్ని ద్వేషించసాగాను. పెద్దవాణ్ణి అవుతున్న కొద్దీ, మా కుటుంబానికి గౌరవమర్యాదలు లేకపోవడానికి కారణం అక్కే అని తెలుసుకున్నాను. మా వూళ్లో మగాళ్లు కొందరు నన్ను తార్పుడిగాడిగా చూసేవాళ్ళు. నాతోనే మా అక్కకు రాయబారాలు పంపాలని ప్రయత్నించేవారు. అటువంటి సమయాల్లో దాన్ని చితకబాది చంపాలనిపించేది. కాలం గడుస్తున్న కొద్దీ నాకా వూళ్లో బ్రతకడం కష్టమయిపోయింది. ఎవరికీ చెప్పకుండా యీ వూరు వచ్చేశాను. చిన్న వ్యాపారంతో ప్రారంభించి లక్షలు ఆర్జించాను. నాకో తల్లీ, అక్కా వున్నారనే తలంపు కూడా భరించలేక పోయేవాడిని. నా ఆస్తిని చూసి మీ అమ్మను నాకిచ్చి చేశారు. ఆడవాళ్ళ పట్ల నాకున్న దురభిప్రాయానికి నేను వికారంగా వుంటాననే ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ తోడయింది. బాగా అలంకరించుకున్న స్త్రీలనుగాని, అందమయిన ఆడాళ్ళనుగాని చూసినప్పుడు నాకు అక్కే జ్ఞాపకం వచ్చేది. దాంతో నాకు తెలియకుండానే వాళ్ళగురించి నీచంగా మాట్లాడేవాడిని. విజయ అచ్చు మీ అత్త పోలిక. అజ్ఞాతంగా నాలో అణిగివున్న భయాలు దాన్ని చూడగానే అలల్లా లేచేవి. అందుకే తప్పు లేకపోయినా దాన్ని కఠినంగా శిక్షించేవాడిని. పసి వయసు కారణంగా అక్కను ఏమీ చెయ్యలేకపోయిన నేను విజయను క్రూరంగా కొట్టిచంపాను. నా చిరకాల వాంఛ నెరవేరింది. నాలోని దావానలం చల్లారింది. నాకాక్షణంలో కన్నబిడ్డనే చంపుకుంటున్నాననే ఆలోచనే రాలేదు. మా అక్క మీదే పగ సాధించినట్లు హాయిగా ఫీలయ్యాను. సమయం మించిపోయిన తర్వాత నాలో మార్పువచ్చింది. ఇప్పుడు నేను కురిపిస్తున్న ప్రేమాభిమానాలకు బండబారిన నీ మనసులో నా పట్ల గౌరవం మొలకెత్తదు. నాకు తెలుసు. నేను నా ప్రవర్తనను సమర్థించుకోవడంలేదు. నన్ను క్షమించమని కోరడం లేదు. కానీ అభాగ్యుడైన నీ ఈ తండ్రి కోసం ఒకే ఒక్క కన్నీటిబొట్టుచాలు. ఇక వుంటాను. నీ తండ్రి రామారావు" మరకలనేవి బల్లమీదో, కుర్చీలమీదో పడితే తుడిచి పారెయ్యగలం. కానీ స్పందించే మనసుమీద పడిన మరకను తుడవటం ఎవరికి సాధ్యమవుతుంది? మల్లెమొగ్గలాటి నాన్నారి మనసు అత్తయ్య ప్రవర్తనవల్ల మసిబారింది. ఆ మచ్చ ఆయనతోపాటు పెరిగి పెద్దదయింది. మొగ్గలాటి మనసు వికసించి సంస్కారమనే పరిమళాలను వెదజల్లకుండా ఆ మరక అడుగడుగునా అడ్డుపడింది. నాన్నలో రాక్షసుడు ప్రవేశించాడు. కానీ యిపుడాయన వ్యక్తిత్వం నుంచి రాక్షసత్వం తొలిగిపోయి మానవత్వం మిగిలింది.

పూర్ నాన్న. నాకు తెలియకుండానే నా గుండెలో నాన్నారిపట్ల జాలి చోటుచేసుకుంది. నా కళ్ళు వర్షిస్తున్నాయి. ఎందుకీ కన్నీళ్ళు? అక్క చచ్చిపోయినందుకా? అమ్మకు పిచ్చిపట్టినందుకా? నాన్న జెయిలుపాలయినందుకా? లేక ఆయనలో నేనాశించిన మార్పు వచ్చినందుకా? అసలివి ఆనంద భాష్పాలా? దుఃఖాశ్రువులా? నాన్నారి పతనానికి కారకు లెవ్వరు? తన అసభ్య ప్రవర్తనద్వారా ఆయనను రాక్షసుడిగా మార్చిన అత్తయ్యా? నాన్నారిమీద కసితో కాలుజారి ఆయనలోని రాక్షసుణ్ణి రెచ్చగొట్టిన అక్కయ్యా? చేతులారా కన్నతండ్రిని జెయిలుపాలు చేసిన నేనా? ఎవరు? ఎవరు? నాలో ఎవరో కోటి గొంతుకలతో అరుస్తున్నారు.